18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
సోమవారం | 20 జనవరి 2025 | పేజీలు 8

## శ్రీకాళహస్తీశ్వరుడి సేవలో కలెక్టర్ సుమిత్ కుమార్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకు చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కుటుంబ సభ్యులతో విచ్చేశారు. వారిని దేవస్థానం డిప్యూటీ ఈవో ఎన్.ఆర్ కృష్ణారెడ్డి స్వాగతం పలికి జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రత్యేక దర్శనం చేయించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం డిప్యూటీవో ఎన్.ఆర్ కృష్ణారెడ్డి, ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, ఆలయ అధికారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## రోడ్డు నిర్మాణ పనులకు కలెక్టర్, ఎమ్మెల్యే భూమి పూజ



**గుడిపాల, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం రహదారుల అభివృద్ధి, మరమ్మతులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం గుడిపాల మండల పరిధిలో చిత్తూరు- వేలూరు రోడ్డులో చెన్నై క్రాస్ జంక్షన్ నుండి ఆంధ్ర సరిహద్దు తమిళనాడు సరిహద్దు వరకు రోడ్డు నిర్మాణానికి కలెక్టర్ సుమిత్‌కుమార్ చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌తో కలిసి నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. వేలూరు రోడ్డులో వైజంక్షన్ నుంచి ఆంధ్ర సరిహద్దు వరకు రోడ్డు గుంతలమయమై వాహనదారులకు తీవ్ర ఇబ్బందిగా మారింది. తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సమస్యను దృష్టికి తెలపడంతో, కలెక్టర్ వెంటనే స్పందించడం జరిగింది. పరిస్థితుల్లో రోడ్డును అభివృద్ధి చేయడం కోసం ఇటీవల జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే కలిసి గత నెలలో ఇరువురు రోడ్డును పరిశీలించి రోడ్డు అభివృద్ధికి చర్యలు చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రహదారుల మరమ్మతులకు, వాటి అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. వేలూరు రోడ్డులో వై జంక్షన్ నుండి ఆంధ్ర సరిహద్దు వరకు 1.6 కిలోమీటర్ల మేర పాడైన రోడ్డును పునరిస్థాయిలో మరమత్తులు చేపట్టడానికి ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద రూ.2.30 కోట్ల నిధులు మంజూరు చేశామన్నారు. చిత్తూరు శాసన సభ్యులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రహదారుల అభివృద్ధి, మరమ్మతులకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రహదారుల అభివృద్ధి పనులు ఊపందుకున్నాయన్నారు. అనంతరం చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ జన్మదినం సందర్భంగా పంపిణీ చేసిన సైకిళ్లను గుడిపాల మండలం జడ్పీ

మిగతా 2లో

## ఫ్లెమింగో ఫెస్టివల్-2025 ఉత్సవాలు
# అదరహో



- బీవీ పాలెం బోటు షికారులో ఉత్సాహంగా ఉల్లాసంగా ఫ్లెమింగో పక్షులను సందర్శించి ప్రకృతిని ఆస్వాదిస్తున్న పలువురు విద్యార్థిని విద్యార్థులు, పర్యాటకులు, ప్రజలు
- జిల్లా యంత్రాంగం ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేస్తున్న పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులు ఫ్లెమింగో, పెలికాన్ వంటి పలు అరుదైన పక్షులను వీక్షించి ప్రకృతిని ఆస్వాదించండి
- ఎమ్మెల్యే నెలవల విజయ శ్రీ ఫ్లెమింగో ఫెస్టివల్ ఆస్వాదించుటకు అన్ని ఏర్పాట్లు చేపట్టి ఘనంగా నిర్వహిస్తున్నాం
- కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ విద్యార్థినీ విద్యార్థులతో కలిసి బోటులో ప్రయాణించిన కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే నెలవల విజయ శ్రీ

**తిరుపతి బ్యూరో/తడ, మేజర్‌న్యూస్:** ఈనెల 18న శనివారం ఫ్లెమింగో ఫెస్టివల్-2025ను సూళ్లూరుపేట నియోజకవర్గంలోని సూళ్లూరుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి ప్రారంభం చేయడం జరిగిందని, సదరు ఫ్లెమింగో ఫెస్టివల్ కార్యక్రమాలలో భాగంగా అటకాని తిప్ప పులికాట్ రక్షితకేంద్రంలో ఫ్లెమింగో పక్షుల వీక్షణ ఏర్పాటు, నేలపట్టు పక్షుల అభయారణ్యంలో ఫెలికాన్ పక్షుల వీక్షణ ఏర్పాటు, బీవీ పాలెంలో బోటింగ్, శ్రీసిటీలో మేధావులతో పర్యాటక అభివృద్ధి, పరిశ్రమల అభివృద్ధి, పర్యావరణహిత అంశాలు, పులికాట్ సంరక్షణ తదితర అంశాలపై కాంక్లేవ్ ఏర్పాటు, సూళ్లూరుపేట జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఫ్లెమింగో ఫెస్టివల్ కార్యక్రమాల ప్రారంభ, ముగింపు కార్యక్రమాలు, పలు శాఖల స్టాల్స్ ఏర్పాటు, పలు స్థానిక తదితర

మిగతా 2లో

## తిరుపతిలో ప్రారంభమైన రీజనల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ

- కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా వర్చువల్ ద్వారా ప్రారంభం
- భవిష్యత్ నేర పరిశోధనలకు కీలక మైలురాయిగా నిలుస్తుంది
- 2003లో మూడు విభాగాలతో ప్రారంభమైన ఈ ల్యాబ్ ఇప్పుడు డీఎన్ఏ, ఆడియో, వీడియో పరిశోధనలను కలిపి మరింత విస్తృతమైన సేవలను అందిస్తుంది
- జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతిలో నూతనంగా ప్రారంభమైన రీజనల్ ఫోరెన్సిక్‌సైన్స్ లాబరేటరీ భవనాలను కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా వర్చువల్ ద్వారా ఈరోజు ప్రారంభించారని ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు అన్నారు. ఈ కార్యక్రమం విజయవాడ వేదికగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, డీజీపీ ద్వారకా తిరుమల రావు, ప్రముఖులు హాజరై ప్రారంభోత్సవం చేశారన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ తిరుపతిలో నూతనంగా ప్రారంభమైన డీఎన్ఏ విభాగం ఫోక్సో కేసులు, ఇతర గంభీరమైన కేసులకు సంబంధించిన డీఎన్ఏ శాంపిళ్లను ఇక్కడనే టెస్ట్ చేయడం జరుగుతుందని, ఒకప్పుడు విజయవాడకు పంపాల్సిన అవసరం ఉండేదని, ఈ సేవలను తక్షణమే స్థానికంగా పొందడం సులభమవుతోందన్నారు. ప్రత్యేకంగా ఆడియో, వీడియో టేపులకు సంబంధించి నేర పరిశోధనలు, నేర ఆధారాల సేకరణ ఇక్కడ నిర్వహించబడుతుందని, ప్రస్తుత రోజుల్లో సైబర్ నేరాలు రోజు రోజుకి పెరిగే సమస్యగా మారుతున్న నేపథ్యంలో, సైబర్‌నేరాల నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, చిన్నచిన్న ఆధారాలను కూడా నిశితంగా పరిశీలించేందుకు ఈ ల్యాబ్ ప్రాముఖ్యత కలిగి ఉంటుందన్నారు. తిరుపతి, చిత్తూరు, నెల్లూరు జిల్లాలకు సంబంధించి నేరనిరూపణ ప్రక్రియ వేగవంతం అవుతుందని, పది రోజుల్లోపే ఫలితాలు లభ్యమయ్యే అవకాశం ఉన్నందున నేర విచారణల సమర్థతను మెరుగుపరచడం ద్వారా న్యాయసంస్థకు కీలకమైన మద్దతు లభించి, తప్పు

మిగతా 2లో

## నారావారిపల్లెలో విషాదం..
## ఏనుగుల దాడిలో యువనేత రాకేష్ చౌదరి మృతి

- మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పులివర్తి నాని సానుభూతి
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన నాని కుటుంబ సభ్యులు



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా చంద్రగిరిలో ఏనుగుల గుంపు చేసిన దాడిలో టీడీపీ యువనేత మారుపూరి రాకేష్ చౌదరి మృతిచెందారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబానికి రాకేష్ చౌదరి అత్యంత సన్నిహితుడు. చంద్రగిరి మండలం చిన్నరామాపురం, కొంగరవారిపల్లెలో ఏనుగులు సంచరిస్తున్నాయని సమాచారం అందడంతో రాకేష్‌చౌదరి అక్కడికి వెళ్లారు. మామిడి తోటలోకి వెళ్లి ఏనుగుల గుంపును తరిమే ప్రయత్నం చేయగా, అవి దాడి చేశాయి. ఏనుగుల దాడిలో రాకేష్ చౌదరి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. రాకేష్‌నారావారిపల్లె ఉపసర్పంచ్, చంద్రగిరి మండలం ఐటీడీపీ అధ్యక్షులుగా ఉన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడిగా సైతం పనిచేశారు. రాకేష్ మృతితో నారావారిపల్లెలో విషాదం నెలకొంది. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని. స్థానికులతో మాట్లాడి ఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాకేష్ చౌదరి మృతిపట్ల సంతాపం తెలిపిన పులివర్తి నాని, టీడీపీ యువనేత కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంద న్నారు. కాగా, చిత్తూరు జిల్లాలో ఏనుగుల గుంపుల దాడిలో తరచుగా రైతులు, గ్రామస్తులు ప్రాణాలు కోల్పోతున్నారు.

## రోడ్డు నిర్మాణ పనులకు కలెక్టర్, ఎమ్మెల్యే భూమి పూజ

(మొదటిపేజీ తరువాయి)



హైస్కూల్‌లో విద్యార్థులకు ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్, కలెక్టర్ సుమిత్ కుమార్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్ ఎస్ఈ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్‌బి ఈఈ శ్రీనివాసులు, డిఈ దస్తగిరి, తహ శీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీఓ శివరాజ్, నాయకులు కూటమి నాయ కులు, గాంధీ, సుబ్రమణ్యం నాయుడు, బాలాజీ నాయుడు, హరి ప్రసాద్ పాల్గొన్నారు.

## సీసీ రోడ్లు అడ్డుకోవడం సరికాదు

### వేలూరు వ్యాఖ్యలను ఖండించిన గ్రామస్తులు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని శిరసనంబేడు గ్రామపంచాయతీలో ప్రభుత్వ ఆదేశాల మేరకు జరుగుతున్న సిసి రోడ్లు పనులను తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళీకృష్ణారెడ్డి అడ్డుకోవడం సరికాదని అదే గ్రామానికి చెందిన గ్రామస్తులు అన్నారు.మండలంలోని శిరసనంబేడు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి తెలుగుదేశం పార్టీని నమ్ముకొని పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడిన దళితులను సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యులు డా.నెలవల విజయ్ శ్రీ,నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం గుర్తించి నేడు పంచాయతీ వర్క్‌లను దళితులకు అప్పగిస్తే అది చూసి ఓర్వలేక దళిత సర్పంచ్‌ను అడ్డం పెట్టుకొని అధికారులపై అవాక్కులు చవాకులు పేల్చడం సరికాదన్నారు.

గతంలో శిరసనంబేడు పంచాయతీలో టీడీపీ ఏర్పాటు చేసిన భాదుడే బాదుడు కార్యక్రమానికి వారు సహకరించలేదన్నారు. పేరుకే టీడీపీ పార్టీలో ఉంటూ వైసీపీ వాళ్ళతో చేతులు కలిపి సిద్దలయ్య కొండను గుండు కొట్టించి అక్రమంగా గ్రావెల్ తోలుకుంటూ కోట్లు సంపాదించరన్నారు. సిద్దలయ్య కొండకు ఆనుకొని ఉన్న భూమిని అక్రమంగా లేఔట్లు వేసి అమ్ముకున్నది మీరు కాదా అంటూ ప్రశ్నించారు.ఇప్పటికైనా పంచాయతీలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ప్రతి ఒక్కరూ సహకరించలన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సుందర్ రామి రెడ్డి, రమేష్ రెడ్డి, ప్రసాద్, కృష్ణయ్య, శీనయ్య,రఘు రామయ్య కాంద్ర రమణయ్య, తిరుమల, సుమన్, పోలిరెడ్డి, ఎస్.విజయ్ రెడ్డి, దాసరి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఫ్లెమింగో ఫెస్టివల్-2025 ఉత్సవాలు అదరహో

(మొదటిపేజీ తరువాయి)

సాంస్కృతిక కార్యక్రమాలు, పలు స్థానిక క్రీడలు ఘనంగా నిర్వహించుట కొరకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టడం జరిగిందని, ప్రతి ఒక్కరూ ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 సందర్శన చేసి ఫ్లెమింగో, పెలికాన్ వంటి పలు అరుదైన పక్షులను వీక్షించి ప్రకృతిని ఆస్వాదించండి అని కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్.ఎస్ సూళ్లూరుపేట శాసనసభ్యులు నెలవల విజయశ్రీ సంయుక్తంగా పేర్కొన్నారు. ఆదివారం ఉదయం రెండో రోజు ఫ్లెమింగో ఫెస్టివల్–2025 సందర్భంగా బీవీ పాలెం వద్ద ఏర్పాటు చేసిన బోట్‌లో ఉత్సాహంగా ఉల్లాసంగా షికారు చేస్తూ ప్రకృతిని ఆస్వాదిస్తున్న యువత, విద్యార్థిని, విద్యార్థులు పలువురు పర్యాటకులు, ప్రజలు. విద్యార్థినీ విద్యార్థులతో కలిసి కలెక్టర్, ఎమ్మెల్యే బోటులో ప్రయాణించి మాట్లాడుతూ ఏర్పాట్లపైనా, పలు అంశాలపై వారి ప్రతిస్పందనను అడిగి తెలుసుకున్నారు. ఈ ఫ్లెమింగో ఫెస్టివల్ వారి ప్రాంతంలో జరగడం పట్ల నియోజక వర్గ ప్రజలు చాలా అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. పలువురు పర్యాటకులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజలు వారి అభిప్రాయాలు తెలుపుతూ ఇంత అద్భుతంగా ఈ ఫ్లెమింగో ఫెస్టివల్ ను ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ప్రజలు హర్షాన్ని వ్యక్తపరుస్తూ రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుకి, టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేశ్, స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్‌కి కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టర్ వివరిస్తూ ప్రతి ఒక్కరికి లైఫ్ జాకెట్ ఏర్పాటుతో, గజ ఈతగాళ్లను ఏర్పాటు చేసి, అన్ని రకాల భద్రతా చర్యల నడుమ బోటు షికారు ఏర్పాట్లను చేసి అరుదైన ఫ్లెమింగో పక్షులను వీక్షించేందుకు వచ్చే ప్రజలకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించామని తెలిపారు. జిల్లా యంత్రాంగానికి పలువురు మనసార కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సందర్శకుల కోసం మెడికల్ క్యాంప్ ఉచిత తాగు నీటి సరఫరా చేశారని, స్టాల్స్ చాలా బాగా పర్యాటకుల్ని ఆకట్టుకుంటున్నాయని, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు బాగా ఉన్నాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి నాగరాజు, జిల్లా సాంఘిక సంక్షేమ, సాధికార అధికారి చెన్నయ్య, ఫైర్ తదితర అధికారులు ఉన్నారు.







## తిరుపతిలో ప్రారంభమైన రీజనల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ

(మొదటిపేజీ తరువాయి)

చేసిన ప్రతి ఒక్కరికి శిక్షపడేలా అవకాశం ఉంటుందని, బాధితులకు కూడా సకాలంలో న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ ఫోరెన్సిక్ ల్యాబ్ ఆధ్వర్యంలో నేర విచారణలో సాంకేతిక నైపుణ్యాలను మరింతగా వినియోగించి, న్యాయవ్యవస్థలో న్యాయం వేగవంతంగా జరగాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. అనంతరం ఎస్పీ ల్యాబ్‌లోని సాంకేతికపరమైన సామగ్రిని, పరిశీలించి, పనితీరును అధికారులను అడిగి తెలుసుకుని మరింత మెరుగైన సేవలను అందించి మంచి ఫలితాలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలోఅదనపు ఎస్పీ, వెంకట్రావు (పరిపాలన) రవి మనోహర్ ఆచారి (శాంతి భద్రతలు) జేడీ వి.ఈశ్వరమ్మ, డీఎస్పీలు ఎస్బి గిరిదర, తిరుపతి వెంకటనారాయణ, రామకృష్ణ ఆచారి ట్రాఫిక్, ఏర్.ఆర్ డి.ఎస్.పి రవీంద్రారెడ్డి, సిఐలు రామకిషోర్ అలిపిరి, రామయ్య, యూనివర్సిటీ, రాజశేఖర్ రెడ్డి, ఫోర్సానిక్ ల్యాబ్ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పథంలో చిత్తూరు జిల్లా టాప్ టు

### జిల్లా తెలుగు తెలుగు దేశం పార్టీ నాయకులు

**చిత్తూరు అర్బన్, మేజర్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి సంక్షేమాన్ని రెండు కళ్ళుగా ముందుకు సాగుతున్నట్లు తెలుగుదేశం జిల్లా అధ్యక్షులు సి ఆర్ రాజన్ , మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, చూడ చైర్మన్ కటారి హేమలత, నాయకులు కోదండ యాదవ్, మోహన్ రాజ్ ఆదివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పరిపాలన ప్రజా ప్రతినిధుల పనితీరును సమీక్ష చేసి కూటమి ప్రభుత్వ పరిపాలనలో ప్రజా సంక్షేమ పథకాల అమలు, ప్రజాసమస్యల పరిష్కారం, ప్రభుత్వ పరిపాలనపై ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారని ఎంపీ ఎమ్మెల్యే లు ప్రజా ప్రతినిధుల బాధ్యతల నిర్వహణలో చిత్తూరు జిల్లా 2వ స్థానంలో ఉన్నదని




ప్రకటించడం అభినందనీ యమని రాష్ట్రంలో అరాచక వైకాపా ప్రభుత్వాన్ని గద్దె దింపి కూటమి ప్రభుత్వానికి అధికారం అప్పగించారు. ప్రజలు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నారా చంద్రబాబు నాయుడు సీఎంగా బాధ్యతలు స్వీక రించినప్పటి నుండి రాష్ట్రంలో సుపరిపాలన ప్రారంభం అయిందని ప్రజలకు స్వేచ్ఛ లభించింద కేంద్ర ప్రభుత్వం నుండి సంపూర్ణ సహకారం, నిధులు అందుతున్నాయి. రాజధాని అమరావతిలో నిర్మాణ పనులు, పోలవరం ప్రాజెక్ట్ పనులు తిరిగి ప్రారంభం అయినవి. విశాఖ రైల్వే జోన్ పనులకు శ్రీకారం చుట్టారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను నిలిపి రూ.11వేల కోట్లకు పైగా నిధులు ప్యాకేజీ తో పునర్జీవంకు శ్రీకారం చుట్టారు. నివాస ప్రాంతాలలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ పనులు పనులు చేపట్టడం జరిగింది అందులో రాష్ట్రస్థాయిలో మన చిత్తూరు జిల్లాకు టాప్–2 స్థానం వచ్చిందని తెలిపారు. ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వీరందరూ సమన్వయంతో పని చేస్తుండటం, జిల్లా అధికార యంత్రాంగం, కూటమి పార్టీలలోని నాయకులు సహకరిస్తూ యుండటంతో అభివృద్ధిలో రెండవ స్థానంలో నిలిచిందన్నారు.చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాదరావు గతంలో ఎప్పుడూ ఏ ఎంపీ చేయని విధంగా మొదటి 6 నెలల కాలంలోనే కోట్లు ఎంపీ ల్యాడ్స్ నిధులు విడుదల చేయించి గ్రామాలు, పట్టణాలలో సిమెంట్ రోడ్లు , డ్రైనేజీ పనులు, స్మశాన వాటికల అభివృద్ధిపనులు చేపట్టడం జరిగిందని జిల్లాలో మాంగో బోర్డు ఏర్పాటుకు , కేంద్రీయ విద్యాలయం స్థాపనకు చర్యలు చేపట్టారు. టీడీపీ ఎమ్మెల్యేలందరు వారి వారి నియోజకవర్గాలలో ప్రజలకు అందుబాటులో యుంటూ అభివృద్ధి , సంక్షేమ కార్యక్రామాల అమలుకు, ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిత్యం కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఇదే స్పూర్తితో మందుకు వెళుతూ జిల్లా , పార్లమెంట్ సమగ్ర అభివృద్ధి కోసం పనిచేస్తారనే నమ్మకం ఏర్పడిందని చెప్పారు. ఈ విలేఖరుల సమావేశంలో జిల్లా పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి జయచంద్ర నాయుడు, కార్యాలయం కార్యదర్శి మోహన్ రాజ్, జిల్లా క్రిస్టియన్ అధ్యక్షుడు మేషక్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డీలర్ కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర ప్రభుత్వ విప్

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మండలం డీఎం.పురం పంచాయతీ పరిధిలో ఉన్న మూల కండ్రిగ గ్రామానికి చెందిన రేషన్ డీలర్ గుండెపోటుతో మంచాల దేవేంద్ర కుటుంబాన్ని గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వం విప్ విఎం.థామస్ వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.



అనంతరం వారికుటుంబానికి తెలుగుదేశం పార్టీ తరఫున అన్ని విధాల ఆదుకుంటామన్నారు. గ్రామంలో అసంపూర్తిగా ఉన్న సిమెంట్ రోడ్డును పూర్తి చేయాలని గ్రామస్తులు ఆయన దృష్టి తీసుకోవడంతో దీనికి సంబంధించి అంచనాను సిద్ధం చేయాలన్నారు. అదేవిధంగా గ్రామంలో ఒక కుటుంబానికి దారి లేకుండా ఇబ్బంది పడుతున్నామని గత ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా గడప గడప మన ప్రభుత్వం ఈ సమస్యను చెప్పడంతో వెంటనే పరిష్కరిస్తామని చెప్పిన ఫలితం లేకుండా పోయింది. వెంటనే ప్రభుత్వం విప్ స్పందిస్తూ దారి సమస్య కూడా పరిష్కరించమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చంగల్రా యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, అన్నా రెడ్డి హేమంత్ రెడ్డి, ఈశ్వర్, సోమశేఖర్, వెంకట ముని, మాజీ ఎంపీటీసీ సభ్యులు రాధాకృష్ణ యాదవ్ మురళి సోమశేఖర్ మొగిలి రమేష్ పాల్గొన్నారు.



## వైష్ణవీ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని పుదిపట్లలో వెలసివున్న వైష్ణవీదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అర్చకురాలు శ్రావణి ఉదయాన్నే ఆలయంలోని ఆంజనేయస్వామి వారిని, వైష్ణవిదేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పంచామృతాభిషేకాలు చేశారు. అశేష సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలమ నిర్మాణ దాత వినోద్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## షాదీ ముబారక్‌లో పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం మైనార్టీ అధ్యక్షుడు షఫీ అన్న కూతురు వివాహానికి హాజరైన పెళ్లి కొడుకుకి పెళ్లికూతురుకి షాదీముబారక్ వివాహ శుభాకాంక్షలను తెలుగుదేశం పార్టీ నాయకులు, పట్టణఅధ్యక్షులు, విజయ్ కుమార్ నాయుడు, మాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ చెంచయ్య నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ కంటరమేష్, రాష్ట్ర మైనారిటీ కార్యనిర్వాక కార్యదర్శి షాకీర్ అలీ, ఖాదర్ బాషా, బషీర్, ఖలీల్ భాషా, ప్రవీణ్, మధుసూదన్ రావు, మీర్జా, షాజీద్, మీర్జా, ముజీబ్, నయీమ్, అల్లా బకాష్‌లు పాల్గొన్నారు.



## నేటి నుంచి మండలంలో పశు వైద్య శిబిరాలు

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలో 20 నుంచి 31 వరకు పశువైద్య శిభిరాలు నిర్వహించడం జరుగుతుందని వాకాడు పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డి.రమణయ్య తెలిపారు. ఆదివారం వాకాడులో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సీజన్‌లో పశువుల్లో సోకుతున్న వివిధ రకాల వ్యాధుల పట్ల పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యాధుల నివారణ కొరకు అన్ని గ్రామాలో పశువైద్య శిభిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. తద్వారా రైతులకు అవగాహన తోపాటు పశువులకు చికిత్స, తగిన మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.



## డిప్యూటీ సీఎం పదవికి లోకేష్ బాబు అన్ని విధాల అర్హులే

### ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్‌కుమార్

**గూడూరు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు డిప్యూటీ సీఎం పదవికి అన్ని విదాల అర్హుడేనని ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్ శ్రీనివాసులురెడ్డి ప్రతిపాదనను సర్వత్రా ఆమోద యోగ్యమేనన్నారు. రాజకీయంగా అనేక డక్కామొక్కిలు తిని, అవమానాలు ఎదుర్కొన్న తర్వాత యువ గళం పాదయాత్రతో తన లోని నాయకత్వ లక్షణాలను నిరూపించుకున్నట్లు తెలిపారు. లోకేష్ బాబు పోరాటపటిమను చూసి కేడర్‌తో పాటు రాష్ట్ర ప్రజానీకం కూడా అండగా నిలిచి ఆయన నాయకత్వాన్ని జై కొట్టిందన్నారు. డిప్యూటీ సీఎం పదవికి అన్ని విధాల అర్హుడైన ఆయన పేరును డిప్యూటీ సీఎం పదవికి పరిశీలించాలని పార్టీని కోరుతున్నట్లు పేర్కొన్నారు.



## యువత అన్ని రంగాల్లో రాణించాలి: ప్రభుత్వ విప్

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** యువత అన్ని రంగాల్లో రాణించాలని ప్రభుత్వ విప్ గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ విఎం.థామస్ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఆదివారం వెదురు కుప్పం మండలం పచ్చికాపలం జంక్షన్‌లో లీడ్ షాపీను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. యువకులు విద్య, వ్యాపార రంగాల్లో రాణించాలని ఆయన కోరారు. యువత ముందు చూపుతో వ్యాపారంలో పెట్టుబడులు పెట్టి అధిక మొత్తాలను పొందే విధంగా ప్రణాళికలను రూపొందించుకోవాలని కోరారు. కార్యక్రమంలో జీడి నెల్లూరు జనసేన పార్టీ ఇంచార్జ్ యుగంధర్, లీడ్ షాపీ ప్రొప్రైటర్ నీలా రెడ్డి, టిడిపి నాయకులు లోకనాథ్ రెడ్డిమోహన్ మురళి, చెంగల్రాయిరెడ్డి, రాజశేఖర్ వర్మ, రమణారెడ్డి, ముని చంద్రారెడ్డి, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కృపసేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ



**గూడూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండలం కోట క్రాస్ రోడ్ వద్ద ఉన్న నక్కల వారి కండ్రిగలో గిరిజనులకు కృప సేవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఆదివారం నిర్వహించిన కార్యక్రమానికి షేక్ బాషా, షేక్ బషీర దంపతుల సహకారంతో కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కృపసేవా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు కటకం శ్రీనివాసులు మాట్లాడుతూ మానవ సేవలోనే మాధవ సేవ దాగుందని, ప్రతి ఒక్కరు పరుల సేవకు పాటుపడాలన్నారు. దాతలకు కృపసేవా చారిటబుల్ ట్రస్ట్ తరపన ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో అత్తి మంజరి గోపాల్, పర్వతాల రమేష్, పేయ్యల రమణయ్య, పల్లం గురవయ్య, తుమ్మ తోటి శంకరయ్య, పెరిమిటి చెంచయ్య, గోను ఈశ్వరయ్య, చవల సురేంద్రబాబు,మినీ అంగన్వాడి టీచర్ తిరుమల శెట్టి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## కంచు గడప వద్ద అధికారి నందిలు ప్రతిష్ట

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ప్రధాన ద్వారం కంచుగడప వద్ద ఉన్న అధికారా నంది కుంబాభిషేకంలో భాగంగా మొదటి రోజు అంకురార్పణ పలు పూజా కార్యక్రమాలను దేవస్థానం ప్రధాన అర్చకులు సంబంధం గురుకుల్, కరుణాకరన్ గురుకుల్ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో దేవస్థానం డిప్యూటీవో ఎన్.ఆర్.కృష్ణారెడ్డి, ఏఈఓ లోకేష్ రెడ్డి, సూపర్డెంట్ అండ్ సి.ఎస్.ఓ నాగభూషణంయాదవ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్ ప్రధాన అర్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్, ముఖ్య అర్చక ఎస్ఎంకె శ్రీనివాస్ గురుకుల్, ఉపప్రధాన అర్చకులు దక్షిణా మూర్తి, పౌరోహితుడు అర్ధగిరి, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల్లో పశు ఆరోగ్య శిబిరాలు

### ఏడీ సురేష్

**గూడూరు, మేజర్‌న్యూస్:**

గ్రామీణ ప్రాంతాల్లో పశు పోషకులకు ప్రభుత్వం అందిస్తున్న మౌలిక వసతులపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు గూడూరు ప్రాంతీయ పశు వైద్యశాల ఏడీ డాక్టర్ సురేష్ తెలిపారు. ఈనెల 20 నుంచి 31వ తేది వరకు పశుఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఆరోగ్య శిబిరాల్లో ప్రభుత్వం పశుపోషకులకు అందిస్తున్నగోకుల షెడ్ల నిర్మాణం, పశుగ్రాసం పెంపకం, రాయతీపై టిఎంఆర్ పంపిణీ ఆరోగ్య పరీక్షలు, పెయ్యి దూడల సూదులు, వ్యాక్సిన్‌లు వేయడం, నట్టల నివారణ మందు పంపిణీ, గర్భ కోశ వ్యాధులకు చిక్తిస, శాస్త్రీయ యాజమాన్యంపై అవగాహన పశు బీమా పథకాలపై అవగాహన కల్పిస్తారని తెలిపారు. పశుపోషకులకు పశు కిసాన్ క్రిడిట్ కార్డులు అందించేందుకు సహకారం అందిస్తామన్నారు. గ్రామాల్లో నిర్వహించే పశు ఆరోగ్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బోయకొండ గంగమ్మకు ప్రత్యేక పూజలు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:**

ప్రముఖ పుణ్యక్షేత్రం, భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లి బోయకొండ గంగమ్మ దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. ఇటు ఆంధ్రదేశ్ అటు కర్ణాటక, తమిళనాడు నుండి భక్తులు అధికంగా వచ్చారు,భక్తులు ఉదయం నుండి క్యూలైన్లలో అమ్మవారి మొక్కులు తీర్చుకోవడానికి బారులు తీరారు. ప్రధాన అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కార్యనిర్వాహణాధికారి, ఉపకమీషనర్ ఏకాంబరం ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఉచిత ప్రసాదాల వద్ద తోపులాటలు లేకుండా అందరూ క్యూలైన్లో వెళ్ళి ప్రసాదాలు తీసుకొనే విధముగా సిబ్బందిని ఆదేశించారు. అమ్మవారి బలిపీఠము వద్ద జంతుబలులను, అక్కడ గల సౌకర్యాలను, అలాగే తలల వేలం పాటవద్ద గల భక్తులతో చర్చించి, వేలం సవ్యంగా జరుగుతున్నదా



లేదా అనేవిషయాలపై, సిబ్బంది భక్తులతో మాట్లాడుతున్న తీరుపై భక్తులను అడిగి తెలుసుకున్నారు. కళ్యాణ కట్ట వద్ద భక్తులకు తలనీలాలు సమర్పించే భక్తులు టికెట్టు ద్వారానే తలనీలాలు సమర్పించాలనీ, ఎవరికీ అధనంగా పైకము చెల్లించవద్దని భక్తులకు తెలియజేశారు. కళ్యాణ కట్టలో ఎవరైనా సిబ్బంది చేతివాటం ప్రదర్శినట్లు కార్యాలయం దృష్టికి వస్తే ఖచ్చితమైన చర్యలు ఉంటాయని కళ్మాణ కట్ట సిబ్బందిని హెచ్చరించడం జరిగింది. అంతే కాకుండా అనునిత్యం సమాచార కేంద్రం నుండి ఆలయ ప్రాంగణంలో జేబుదొంగలున్నారని, తమ విలువైన వస్తువులు జాగ్రత్తగా చూసుకోవాలని భక్తులకు హెచ్చరికలు చేశారు. ఎవరికైనా ఏదైనా అసౌకర్యం కలిగినా, ఎవరైనా పిల్లలు తప్పిపోయినా పరిపాలనా కార్యాలయం ఎదురుగా గల సమాచార కేంద్రంలో సంప్రదించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సూపరింటెండెంట్ రామనాథం, సుధాకర్ రెడ్డి, మణి తదితరులు ఉన్నారు.

## నేడు డయల్ యువర్ కమిషనర్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక : కమిషనర్ మౌర్య



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** డయల్ యువర్ కమిషనర్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగర పాలక సంస్థ కార్యాలయంలో నేడు ఉదయం 9:30 గంటల నుండి 10:30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం అదేవిధంగా అర్జీలు, పిర్యాదులు ఇచ్చేవారి కోసం ఉదయం 10:30 నుండి "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం జరుగుతుందన్నారు. పోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ తెలియజేశారు. గమనిక: అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.

## ప్రజా కవి యోగి వేమన : చిత్తూరు కలెక్టర్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** సామాన్యులకు సహితం అర్థమయ్యే భాషలో పద్యాలు చెప్పిన ప్రజాకవి వేమన అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు.ఆదివారం స్థానిక జిల్లా సచివాలయం లోని పాత గ్రీవిన్స్ హాల్ నందు ప్రజా కవి యోగి వేమన జయంతిని జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్‌తో పాటు జెడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ పాల్గొని యోగి వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేమన పద్యాలు తెలుగు వారికి సుపరిచితమని, ఆటవెలదిలో సరళమైన రీతిలో హృదయాలకు హత్తుకునే విధంగా పద్య రచన చేశారన్నారు. యోగి వేమన జయంతిని ప్రతి సంవత్సరం జనవరి 19న రాష్ట్ర పండుగగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. సమాజ చైతన్యానికి అవసరమైన సలహాలు, సూచనలు, విలువలతో కూడిన రచనలు చేసే వారన్నారు. ప్రతి పద్యానికి విశ్వదాభిరామ వినుర వేమ అనే మకుటంచేర్చారన్నారు. మానవుని హీనస్థితికి కారణమైన వ్యవస్థలపై తిరుగుబాటు చేశారన్నారు. వేమన రచనల లోని భావాలను బట్టి గొప్ప మానవతావాదిగా చూడవచ్చున్నారు. వేమన పద్యాలను



ఆంగ్ల,ఐరోపా భాషలన్నింటి లోను, అన్ని ద్రవిడ భాషల్లోనూ అనువదించారన్నారు. ఐక్యరాజ్య సమితి యునెస్కో విభాగం వారు ప్రపంచ బాషా కవుల్లో ఒకరిగా యోగి వేమన ను గుర్తించారన్నారు. ఇది తెలుగు వారికి దక్కిన గొప్ప గౌరవం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రబ్బానీ బాషా,పి ఆర్ ఎస్ ఈ చంద్ర శేఖర్ రెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీవారిని దర్శించుకున్న ఏపీ బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత

**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీవారిని ఏపీ బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం విఐపి విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా.... ఆలయ అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## శ్రీవారి సేవలో సంక్రాంతికి వస్తున్నాం చిత్ర బృందం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని సంక్రాంతికి వస్తున్నాం చిత్ర బృందం సభ్యులు దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం విఐపీ విరామ సమయంలో చిత్ర కథానాయకిలు మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్, చిత్ర దర్శకుడు అనిల్ రావిపూడి, చిత్ర నిర్మాత దిల్ రాజ్, చిత్ర నటుడు బులిరాజు రేవంత్, సంగీత దర్శకుడు భీమ్స్ లు స్వామి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల సినీ తారలను చూసిన భక్తులు ఫోటోలు దిగేందుకు ఆసక్తి చూపారు.

## శ్రీవారి సేవలో సినీ నిర్మాత డీవీవీ దానయ్య

**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని సినీ నిర్మాత డీవీవీ దానయ్య దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం విఐపీ విరామ సమయంలో స్వామి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల దానయ్య మాట్లాడుతూ పవన్ కళ్యాణ్‌తో ఓజీ సినిమా నిర్మిస్తున్నట్లు తెలియజేశారు. సినిమా చాలాబాగా వచ్చిందని త్వరలోనే విడుదల తేది ప్రకటిస్తామని తెలిపారు.



## సందడి చేసిన సంక్రాంతికి వస్తున్నాం చిత్ర యూనిట్

### – థియేటర్లో ప్రేక్షకుల్లో అలరించిన టీం

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా.. ఎన్నో భారీ చిత్రాలు విడుదలైనాయి. వీరిలో మహిళలకు నచ్చే కుటుంబాలు మెచ్చే చిత్రంగా లిసంక్రాంతికి వస్తున్నాం చిత్రం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఆదివారం చిత్ర యూనిట్ తిరుమల శ్రీవారిని దర్శించుకుని.. అనంతరం స్థానిక జై శ్యామ్ థియేటర్ నందు ప్రదర్శించబడుతున్న సంక్రాంతి వచ్చింది. చిత్రాన్ని తిలకించడానికి, అలాగే ప్రేక్షకుల మధ్య గడపడానికి ఆ చిత్ర యూనిట్ వచ్చింది. ఈ సినిమాలో సన్నివేశాలను, డైలాగులను.. హీరోయిన్లతో కలిసి సెటైర్లు వేస్తూ అభిమానులు ఆనందిస్తూ కేరింతలు కొట్టారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు నిర్మాతగా, అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో విజయవంతం అయిందని..ఈ చిత్ర రథసారథులు కొనియాడారు. థియేటర్ నిర్వాహకులు ఎన్‌వి ప్రసాద్, ఆర్‌సి మునికృష్ణ, సిబ్బంది, పోలీసులు ఈ గ్రాటి ట్యాడ్ విజిట్‌ను థియేటర్లో ఎటువంటి తొక్కిసలాట లేకుండా విజయవంతం చేశారు.



## కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాతో శ్రీకాళహస్తి ఎంజిఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి విచ్చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని విజయవాడ నోవటల్ హెూటల్‌లో శ్రీకాళహస్తి ఎంజిఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ మర్యాద పూర్వకంగా కలిసి శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రసాదాలు అందించి, శ్రీకాళహస్తి మహాశివ రాత్రి ఉత్సవాలకు వారిని రావాల్సిందిగా ఆహ్వానించారు. ఈ సందర్భంలో కేంద్ర మంత్రులు కింజవరపు రామ్మోహన్ నాయుడు బండి సంజయ్‌ని మర్యాద పూర్వకంగా కలిసి శ్రీకాళహస్తికి ఆహ్వానించారు. గుడ్లూరు మయూర్ కేంద్ర మంత్రులు స్పందించి శ్రీకాళహస్తికి వచ్చినప్పుడు ఎంజీఎం హాస్పిటల్. ఎంజిఎం విద్యాసంస్థలను సందర్శిస్తామని తెలియజేశారు.

## శ్రీ కోదండరామ స్వామి దేవాలయం పరిశీలించిన అధికారులు

**శాంతిపురం మేజర్‌న్యూస్:** రాళ్ళబూదుగూరు లోని పురాతన శ్రీ కోదండరామస్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేయడానికి దేవాదాయ శాఖ అధికారులు పరిశీలించారు. కుప్పం నియోజకవర్గం పర్యటనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీ కోదండ రామస్వామి దేవాలయ అభివృద్ధి కొరకు సుమారు 7 కోట్ల 80 లక్షలు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అందులో భాగంగా విజయవాడ నుండి దేవాదాయ శాఖ అధికారులు పనులు ప్రారంభించడానికి దేవాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు దేవాలయానికి అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఈ దేవాలయాన్ని ఒక పర్యటక ప్రాంతంగా చేయడానికి పూనుకున్నారని, దశలవారీగా 20 కోట్ల రూపాయలతో దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయనున్నట్టు ఆయన తెలిపారు.కుప్పం నియోజక వర్గంలో నారా చంద్రబాబు నాయుడు పర్యటనలో భాగంగా నియోజకవర్గం లోని ముఖ్యమైన దేవాలయాలను అభివృద్ధి చేస్తానని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గంలోని పలు దేవాలయాలను అభివృద్ధి పరచడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకోవాలి ఆదేశించారు. త్వరలోనే దేవాలయ అభివృద్ధి పనులను ప్రారంభిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారి యొక్క ఆనందాన్ని వ్యక్తం చేస్తూ చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఎపిఎస్ ఆర్టిసి వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం,దేవాదాయ శాఖ సహాయక కమిషనర్ నెహ్రూ అమరావతి , డి ఇ చక్రధర్, ఏ ఇ ఆనంద్, సహాయక ఏఇ ధుర్గప్రసాద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్ర శేఖర్, ఆర్ఎస్ ముని, చంద్ర, జయరాజ్, రామప్ప, చలపతి, కుమార్, సురేష్, ఆలయ కమిటీ సభ్యులు, పలువురు నాయకులు, గ్రామపెద్దలు, దేవాలయ అర్చకులు రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.





# ఓకే రాష్ట్రం, ఒకే రాజధాని అన్నది కూటమి ప్రభుత్వ విధానం

**- మోదీ సహకారంతో**
**రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న సీఎం**
**-టిడిపి తిరుపతి పార్లమెంట్**
**అధ్యక్షుడు నరసింహ యాదవ్**




**తిరుపతి ప్రెస్క్లబ్, మేజర్న్యూస్:** ప్రధాని నరేంద్ర మోడీ సంపూర్ణ సహకారంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరుగులు తీయిస్తున్నాడని టిడిపి సీనియర్ నేత, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు గొల్ల నరసింహ యాదవ్ అన్నా రు. ఆదివారం సాయంత్రం స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని, చంద్రబాబు సమ ర్థవంతమైన పాలనపై ఆయన మాట్లాడారు.గతంలో 14 సంవత్స రాలు సీఎంగా,ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు అభివృద్ధికి చిరునామాగా నిలిస్తే.. గత ఐదేళ్ల వైసిపి పాలనలో అరాచకాలు, అవినీతి, విధ్వంసానికి, కక్ష్య పూరిత రాజకీయాలకు జగన్ మోహన్ రెడ్డి చిరునామాగా నిలిచారని మండిపడ్డారు.కుంటుపడిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని, దారితప్పిన పాలనను సరిదిద్ది,రాష్ట్ర అభివృద్ధి వైపు దృష్టిస్తారిస్తున్న గొప్ప నాయకుడు చంద్రబాబు అని కొని యాడారు. పేదలకు పక్క గృహాల నిర్మాణం కోసం పల్లెల్లో ఒక్క కుటుంబానికి మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు స్థలాన్ని ఇవ్వడం ఒక చరిత్ర అన్నారు. ఒకవైపు అమరావతి రాజధాని నిర్మాణం, మరోవైపు పోలవరం పూర్తికి కృషి,ఇంకోవైపు రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చి యువతకు ఉపాధి కల్పించడానికి చంద్రబాబు అహర్నిశలు కష్టపడుతున్నారని తెలిపారు. మరోవైపు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ యువతకు ఉపాధి కల్పన కోసం విద్యుత్ రంగంలో గ్రీన్ ఎనర్జీ తీసుకురావడం, ఐటీ కంపెనీలు, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు తీసుకుని రావడం జరిగిందని వివరించారు. కేంద్ర ప్రభుత్వంతో సఖ్యతగా ఉండడం వల్ల విశాఖ స్టీల్ ప్లాంట్ కు 11 వేల 440 కోట్ల రూపాయలు, నిన్నటి రోజున విశాఖపట్నంలో ప్రధాని చేతుల మీదుగా రెండు లక్షల పదివేల కోట్ల రూపాయల పనులు,కొన్ని శంకుస్థాపనలు చేయడం జరిగిందన్నారు. ఇంకోవైపు టిడిపి సభ్యత్వ నమోదులో కోటి మార్కు దాటడం రికార్డు అని ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు రాష్ట్రానికి పెట్టుబడులు చూసి వైసిపి నేతలు తట్టుకోలేక కుట్రలు పన్నడం సిగ్గుచేటు అన్నారు.రాష్ట్రంలోని కాంట్రాక్టర్లకు పెండింగులో ఉన్న బకాయిలు 6700 కోట్లు చెల్లించిన ఘనత చంద్రబాబుది అన్నారు. ఒకే రాష్ట్రం ఒకే రాజధాని. అయితే అభివృద్ధి అన్ని జిల్లాలకు వికేంద్రీకరించడం కూటమి ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు. దీనికి కేంద్రం నుంచి పూర్తి సహకారం అందుతుండడం వలన త్వరలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే గొప్ప రాష్ట్రంగా మారబో తోందని అన్నారు. సమావేశంలో నాయకులు హేమంత్ కుమార్, కట్టా జయరాం యాదవ్, చిత్తూరు రవిశంకర్, మీడియా కోఆర్డినేటర్ చెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు నాయుడుని కలిసిన విజయ్ కుమార్ నాయుడు

**ఓజిలి, మేజర్న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఓజిలి మండలం తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. సేమ్ చంద్రబాబునాయుడు ఆప్యాయంగా పలకరిస్తూ ఏం విజయ్ కుమార్ నాయుడు ఎలా ఉన్నావ్ అంటూ ఆప్యాయంగా పలకరించారు. అనంతరం నియోజకవర్గ , ఓజిలి మండల పరిస్థితిలేంటని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడు మాట్లాడుతూ ఏపీకి పెట్టుబడులే లక్ష్యంగా సీఎం చంద్రబాబు బృందం దావోస్ టూర్ వెళ్లడం జరుగుతుందని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో సీఎం చంద్రబాబు నాయుడుకే సాధ్యమని మండల అధ్యక్షులు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడు పేర్కొన్నారు.రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువచ్చి దేశంలోనే నెంబర్ వన్ గా ఆంధ్ర రాష్ట్రాన్ని తీర్చిదిద్దడానికి సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని కొనియాడారు.రాష్ట్రానికి పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాలుగు రోజుల పాటు దావోస్లో వెళ్లడం జరుగుతుందన్నారు. బ్రాండ్ ఏపీ ప్రమోషన్తో రాష్ట్రానికి భారీ పెట్టుబడులు సాధించే దిశగా సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. యువతకు ఉపాధి లభించాలన్నా, గ్రామాల్లో అభివృద్ధి జరగాలన్నా, రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలన్నా సీఎం చంద్రబాబు తోనే సాధ్యమని ఆయన తెలిపారు. యువతకు టీడీపీ తోనే ఎక్కువ విద్య, ఉపాధి అవకాశాలు లభించాయని ఆయన పేర్కొన్నారు.టీడీపీ పాలనలో సీఎం చంద్రబాబు నాయుడు విద్యా విధానంలో ఆయన తీసుకున్న అనేక నిర్ణయాల కారణంగా రాష్ట్రంలోని యువత దేశ, విదేశాల్లో నేడు ఉన్నత స్థానాలకు చేరుకున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్లో సాధించిన మహిళా ఆర్థిక స్వావలంబన గురించి బ్రిటన్ పార్లమెంటులో ప్రత్యేకంగా ప్రస్తావించారు అని ఆయన పేర్కొన్నారు.చంద్రబాబు లాంటి నేత రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం ప్రజల అదృష్టమని, అలాంటి నేత నిత్యం ఆయురారోగ్యాలతో ప్రజా శ్రేయస్సు కో సం పనిచేస్తుండాలని ఆకాంక్షించారు.





## టీటీడీ ట్రస్టులకు వర్ధమాన్ జైన్ రూ.6 కోట్లు విరాళం

**తిరుమల, మేజర్న్యూస్:** తిరుమల ఆలయంలోని రంగనాయకుల మండపంలో ఆయన ఎస్వీబీసీ కోసం రూ.5 కోట్లు, ఎస్వీ గోసంరక్షణ ట్రస్ట్ కోసం రూ. కోటి విలువైన డిడిలను టిటిడి అదనపు ఈవో వెంకయ్య చౌదరికి అందజేశారు.టిటిడి ట్రస్టులకు గతంలో దాత అనేక మార్లు విరాళంగా అందజేశారు.

## ఓం శక్తి అమ్మవారికి అంబలితో కూడిన ప్రత్యేక పూజలు

**రామచంద్రపురం, మేజర్న్యూస్:** మండల పరిధిలోని రాయలచెరువు పేటలో6 గంగమ్మ ఆలయంలో ఓం శక్తి భక్తులు అమ్మవారి చిత్రాలను ఏర్పాటు చేసుకొని పూజలు చేస్తున్నారు. భక్తులు ఆదివారం అంబలిని పంబలి వాయిద్యాలు నడుమ ఆలయానికి తీసుకుని వచ్చి అమ్మవారికి నైవేద్యంగా పెట్టి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అంబలిని పంచిపెట్టారు. ఈ సందర్భంగా టీం మేనేజర్ తణుకు మునిరాజు మాట్లాడుతూ సోమవారం ఓం శక్తి మాల ధారణ చేసిన భక్తులు మేల్ మరువత్తూర్ లోని అమ్మవారి సన్నిధిలో ఇరుముడులు చెల్లించడానికి బయలుదేరనున్నట్లు తెలిపారు. అలాగే నేడు మధ్యాహ్నం కార్యక్రమం నిర్వ హించినట్లు చెప్పారు. ఈ కార్యక్ర మంలో టీం ప్రతినిధులు శివరా మయ్య, జనార్ధన్, మురళి, బాబు రెడ్డి, వాసు, ఓం శక్తి భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఫ్లెమింగో ఫెస్టివల్లో పాల్గొన్న ఓజిలి తేదేపా నేతలు

**ఓజిలి, మేజర్ న్యూస్:** ఫ్లెమింగో ఫెస్టివల్ లో సూళ్లూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవలవిజయశ్రీ తో కలిసి ఓజిలి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడు, తిరుపతి పార్లమెంట్ బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవలవిజయశ్రీ ని మ



మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందన్నారు. సూళ్లూరుపేట లో అతి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఫ్లెమింగో ఫెస్టివల్ కార్యక్రమంలో సులూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవలవిజయశ్రీ తో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఈ కార్యక్రమాన్ని ఉత్సాహంగా ఉల్లాసంగా ప్రకృతిని ఆస్వాదిస్తున్న యువత, విద్యార్థిని, విద్యార్థులు పలువురు పర్యాటకులు, ప్రజలు. విద్యార్థినీ విద్యార్థులతో కలిసి పాల్గొనడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. వారి వెంట తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కోటేశ్వరరావు యాదవ్, ఓజిలి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ప్రగతి సర్వేలో జిల్లాకు ద్వితీయ స్థానం

**- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి**
**వెంకిటీల సురేంద్ర కుమార్**

**చిత్తూరు అర్బన్, మేజర్న్యూస్:** రాష్ట్రంలోని జిల్లాల సమగ్ర ప్రగతి సర్వేలో చిత్తూరు జిల్లా కు ద్వితీయ స్థానం లభించడం అభినందనీయం అన్నారు. ఆదివారం చిత్తూరు నగరంలోని స్థానిక జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకిటీల సురేంద్ర కుమార్ మాట్లాడుతూ టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు స్వీకరించి నప్పటి నుంచి రాష్ట్రంలో సుపరిపాలన ప్రారంభమైంది ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయ సహకారాలు అందడంతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో నివాస ప్రాంతాలలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ పనులు ఇతర అభివృద్ధి పనులు మొదలు అయ్యాయి. ఇందులో భాగంగా ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాల వారీగా సమగ్ర ప్రగతి, మంత్రులు, ఎంపీలు, యమ్మెల్యేలు, ఎమ్మెల్సీల పని తీరు పై సమగ్ర సర్వే చేయించారు. అందులో రాష్ట్ర స్థాయిలో చిత్తూరు జిల్లాకు ద్వితీయ స్థానం లభించడం అభినందనీయం అన్నారు. అందులో భాగంగా జిల్లా ఇంచార్జి మంత్రి .చిత్తూరు




పార్లమెంట్ సభ్యులు, జిల్లా, పార్లమెంట్ పరిధిలోని శాసన మండలి సభ్యుడు, శాసన సభ సభ్యులుకు, జిల్లా కలెక్టర్ లకు హృదయపూర్వక అభినందనలు తెలిపారన్నారు. చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాదరావు గతం లో ఏ ఎంపీ చేయని విధంగా మొదటి 6 నెలల కాలం లోనే జిల్లాకు 5 కోట్లు ఎంపీ ల్యాండ్స్ కింద నిధులు విడుదల చేయించి గ్రామాలు, పట్టణాలలో సిమెంట్ రోడ్లు , డ్రైనేజీ పనులు ప్రారంబించారు. జిల్లాలో మాంగో బోర్డు ఏర్పాటుకు, కేంద్రీయ విద్యాలయం స్థాపనకు చర్యలు చేపట్టారన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో టిడిపి జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, జిల్లా వాణిజ్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి గోపాల్ లు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో షష్టి పూజలు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ పుష్కరిణి కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో ఆదివారం ఉదయం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నేడు మేజర్ పంచాయతీలో చెరువులు వేలం పాట

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీలో ఉన్న చెరువులు చేపల వేలం పాట సోమవారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి నాగరత్నమ్మ తెలిపారు. ఈ వేలం పాటలో పాల్గొనేవారు డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని ఆమె తెలిపారు.

## వెయ్యి లింగాల కోన, హరహర తీర్థం దేవస్థానాలను అభివృద్ధి చేయండి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయాలలో ఒకటైన దక్షిణ కైలాస గిరి కొండ కోనల్లో వెలసి ఉన్న హర హర తీర్థంలో గల పురాతనమైన ఆలయం శ్రీ అన్నపూర్ణ సమేత, శ్రీ హర హరేశ్వర స్వామి మహాకుమాభిషేకం ఆదివారం ఆలయ అధికారులు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా బిజెపి నేత జి రమేష్ బాబు మాట్లాడుతూ ఈ ఆలయంకు విద్యుత్ సౌకర్యాలు ఏర్పాటు చేయాలి, సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి, తగినంత సెక్యూరిటీ, పోలీసు వారి సహకారం ఉండే ఏర్పాట్లు కూడా చేయాలి, ఈ ప్రాంతం కొండ ప్రాంతం, అటవీ ప్రాంతం కావున విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా విచ్చేసిన భక్తులకు మౌలిక వసతులు కల్పించగలరని, అదేవిధంగా మన రక్షణ కైలాసగిరి పర్వత పంక్తుల్లో శిథిలమైన అనేక పవిత్ర తీర్థములు, దేవాలయంలను కూడా ఆలయ అధికారులు ఒక్కసారి పర్యవేక్షించి ఆ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దగలరని, అదేవిధంగా గత కొద్ది సంవత్సరాలు ముందు 1000 లింగాల కోన వద్ద ఉన్న గోపురం కూలిపోయింది దానిని నూతన గోపురాన్ని నిర్మించి సుదూర ప్రాంతం నుండి విచ్చేసిన భక్తులు స్థానిక భక్తులు దర్శించుకునే భాగ్యం కల్పించగలరని హిందూ ధార్మిక మండలి కోరింది.



## చిలక మహాలక్ష్మి ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు పంచాయితీ ఎల్ఐసి కాలనీ చెన్నై రోడ్డులో వెలసిన చిలక మహాలక్ష్మి ఆలయ పునర్నిర్మాణానికి సోమవారం భూమి పూజ చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు వారు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆలయంతో పాటు ప్రహరీ కూడా నిర్మించనున్నట్లు వారు తెలిపారు. ఈ భూమిపూజ కార్యక్రమంలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.



## అమిత్ షా పర్యటనపై సీపీఎం నిరసన




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్‌ను అవమానపరిచేలా మాట్లాడిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలనీ, ఆయన్ను మంత్రి పదవి నుంచి ఉద్వాసన పలకాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. అమిత్ షా రాష్ట్ర పర్యటనను వ్యతిరేకిస్తూ ఆదివారం సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద నిరసన తెలిపారు. గో బ్యాక్ అమిత్ షా అంటూ నినాదాలు చేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య, ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి, నాయకులు పెనగడం గురవయ్య, వెంకటేష్, రాధమ్మ, రాపూరు సుబ్రమణ్యం, అన్వర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందాల నిర్వాహకుల అరెస్టు

**కోట, మేజర్‌న్యూస్:** కోట మండలం దోరువు కట్ట గ్రామంలో కోడి పంద్యాలు నిర్వహించారని ఎస్ఐ పవన్ కుమార్‌కు సమాచారం ఇవ్వడంతో ఆయన తక్షణమే తన సిబ్బందితో వచ్చి కోడి పందెం వేసిన నిర్వాహకులను అరెస్ట్ చేశారు. ఈ మెరుపు దాడిలో పదిమంది కోడిపందాలకు వచ్చిన ఆటగాళ్లను, 9 పందెం కోళ్లు, పదివేల రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నట్లుగా ఎస్ఐ పవన్ కుమార్ తెలిపారు.



# వాహనదారులు నిబంధనలు పాటించాలి

**- మోటార్ వాహన తనిఖీ అధికారి దామోదర్ నాయుడు**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా తిరుపతి జిల్లా రవాణా అధికారి శ్రీకాళహస్తి మోటార్ వాహన తనిఖీ అధికారి దామోదర్ నాయుడు ఆటో డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ఏర్పేడు సమీపంలో టోల్గేట్ వద్ద జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న ఆటోలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిటిఓ మాట్లాడుతూ ఆటోలలో ప్రయాణికులను పరిమితికి మించి తీసుకెళ్లరాదని వాహనానికి సంబంధించి అన్ని రికార్డులు కలిగి ఉండాలని తెలిపారు. మోటార్ వాహన తనిఖీ అధికారి మాట్లాడుతూ ఆటోలకు సంబంధించిన రికార్డులు అనగా వాహన పర్మిట్, ఆర్‌సి, ఎఫ్‌సి, ఇన్సూరెన్స్ వాహనం నడిపే వారికి సరియైన డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. రేణిగుంట నుండి నాయుడుపేట వరకు ఆరు వరుసల జాతీయ రహదారి నిర్మించబడినందున ఆటో డ్రైవర్లు అప్రమత్తతతో వాహనాన్ని నడపాలని, గ్రామాల నుంచి జాతీయ రహదారి కలిసే దగ్గర జాగ్రత్త వహించాలని, జాతీయ రహదారి వెంబడి వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా ఎడమవైపున ఉన్న లైన్లోనే వెళ్లాలని సర్వీసు రోడ్డు ఉన్న దగ్గర కచ్చితంగా సర్వీస్ రోడ్లో వెళ్లాలని తెలిపారు. ఈ జాతీయ రహదారిపై వాహనాలు అతివేగంగా వచ్చే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎటువంటి పరిస్థితుల్లోనూ వ్యతిరేక మార్గంలో ప్రయాణించరాదని తెలిపారు. ఎవరైనా నియమనిబంధనలు ఉల్లంఘించి సరైన రికార్డ్స్ లేకుండా వాహనాన్ని నడిపిన కఠిన చర్యలు తీసుకొనబడునని తెలిపారు.



## టెన్నిస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ వెబ్ సైట్ ప్రారంభించిన డాలర్స్ దివాకర్ రెడ్డి

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ టెన్నిస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ వెబ్ సైట్ ను టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, డాలర్స్ గ్రూప్ అధినేత డాక్టర్ సి దివాకర్ రెడ్డి ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. స్థానిక డాలర్స్ గ్రూప్ కార్యాలయంలో అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి ప్రారంభించి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ స్థాయి లో రాణించాలంటే ప్రాథమిక స్థాయిలో టెన్నిస్ బాల్ క్రికెట్ లోనే శిక్షణ ఉంటుందన్నారు. అంత ప్రాధాన్యత గల టెన్నిస్ బాల్ క్రికెట్ కు మరింత ప్రాచుర్యం కల్పించేందుకు అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఔత్సాహికుల కోసం ప్రత్యేక వెబ్ సైట్ ను పొందించడం అభినందనీయమన్నారు. యువ క్రికెటర్లు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టెన్నిస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ ఛైర్మన్ సురేష్, జనరల్ సెక్రటరీ ఆర్ డి ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ అజయ్ కుమార్, తిరుపతి జిల్లా సెక్రెటరీ మనోహర్, సభ్యులు పాల్గొన్నారు.

## స్వయంకృషి జనహిత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత లైఫ్ సర్టిఫికెట్ పంపిణీ

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** స్వయంకృషి జనహిత స్వచ్ఛంద సేవా సంస్థ రాచపాళెం, మరియు ఆంధ్రప్రదేశ్ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్వేటి నగరం సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు కార్వేటినగరం లోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనం నందు ప్రభుత్వ సర్వీసు పెన్షనర్లు, మరియు ఫ్యామిలీ పెన్షనర్లకు ఉచితంగా లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించు ం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వయంకృషి జనహిత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి మరియు డైట్ లెక్చరర్ చెంగల్రాజు, మరియు సత్యవేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. మొత్తం మీద కార్వేటినగరం మరియు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన 50 మంది పెన్షనర్లకు మరియు కదలలేని స్థితిలో ఉన్న వారికి వారి ఇంటి వద్దనే లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్వేటినగరం అధ్యక్షులు మోహన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి చెంగమ్మ , విజయకుమార్ పిళ్ళై తదితరులు పాల్గొన్నారు. లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించడానికి పుత్తూరు మరియు నగరి ఉపఖజానా కార్యాలయాలకు వెళ్లవలసిన అవసరం లేకుండా కార్వేటి నగరం లోనే ఈ సౌకర్యం కల్పించడం పట్ల పలువురు సంతోషం వ్యక్తం చేస్తూ గత మూడు సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న స్వయంకృషి జనహిత స్వచ్ఛంద సేవా సంస్థ రాచపాళెం వారి సేవలను అభినందించారు.



## ఇంటర్నేషనల్ స్టెమ్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న రీడ్స్ సంస్థ చైర్మన్ థియో స్టీఫెన్స్

**ఐరాల మేజర్‌న్యూస్:** ప్రతిష్టత్మక మైన టాటా ఇన్స్టిట్యూట్ ఫర్ ఫండమెంటల్ రీసెర్చ్ (డెప్ట్ ఆఫ్ ఆటోమిక్ ఎనర్జీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా) వారి ఆధ్వర్యంలో హోమి బాబా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్, ముంబై వారు నిర్వహించిన ఇంటర్నేషనల్ స్టెమ్ కాన్ఫరెన్స్ ఏపీ స్. టెమ్ 10 లో రీడ్స్ సంస్థ ప్రతినిధ్యం వహించింది. ఈ కాన్ఫరెన్స్ లో ఫిజిక్స్, కెమిస్ట్రీ, మాథమాటిక్స్, బయాలజీ, అస్ట్రోఫీజిక్స్ తదితర అంశాలలో ఇంటర్నేషనల్ స్థాయి లో జరుగుతున్న ఆధునిక రీసెర్చ్, నూతన బోధనా పద్ధతులను గూర్చి తెలియ చేసే అనేక తలక్స్ , పేపర్ పర్సెంటేషన్స్ ను వివిధ జాతీయ, అంతర్జాతీయ సైంటిస్ట్స్ , ఆయా రంగాల్లో నిష్ణాతులైన ప్రొఫెసర్స్ తెలియ చేసి, రానున్న రోజుల్లో మన దేశంలో సైన్స్ విద్యను మరింత అభివృద్ధి చేసే విధంగా ప్రణాళికలు, సూచనాలను తెలియచేశారు. ఈ కాన్ఫరెన్స్ లో తీయో స్టీఫెన్స్ గారు ఇటువంటి విద్య విధానాలను చిత్తూరు జిల్లాలో ని ముఖ్యముగా గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు తీసుకొనివెళ్ళాలని కాన్ఫరెన్స్ ప్రతినిధిలతో చర్చించారు. అందుకు వారు సమకతను వ్యక్తపరిచారు. రానున్న రోజుల్లో రీడ్స్ సంస్థ నేషనల్, ఇంటర్నేషనల్ ఒలింపెయిడ్స్ కూడా గ్రామీణ విద్యార్థులను సిద్దపరిచేందుకు ఎక్స్ పోర్ట్ కమిటీల ద్వారా ప్రణాళికలను రూపొందిస్తామని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి వారి సహకారంతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకొని వెళతామని ఆయన తెలియచేశారు.

## పచ్చికాపలంలో ఎలక్ట్రానిక్ షాపింగ్ ప్రారంభం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వెదురుకుప్పం మండలం పచ్చికాపలం సెంటర్లో ఆదివారం నూతనంగా నీలా రెడ్డి, ముని చంద్రారెడ్డిల చేఏర్పాటు చేసిన ఎలక్ట్రానిక్ షాపింగ్‌కు ప్రారంభోత్సవం జరిగింది. ప్రారంభోత్సవానికి వైసీపీ నాయకులు డాక్టర్ ఆనగంటి హరికృష్ణ, ధనంజయ రెడ్డి, భీమశంకర్ రెడ్డి, మునిరత్నం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల మొదటి ఘాట్ రోడ్‌లో కారు ప్రమాదం

**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల నుంచి తిరుపతికి వెళుతున్న కారు ఆదివారం ఏడో ఫైల్ వద్ద కారు డివైడర్ ఢీకొని బోల్తా పడింది. రోడ్డుపై ఆయిల్ ఎక్కువగా ఉండటంతో వరుస ప్రమాదాలు జరుగుతున్నాయి. కారులో ప్రయాణిస్తున్న నలుగురి భక్తులకు గాయాలు భక్తులను అశ్విని ఆసుపత్రికి తరలించారు. సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకొని ప్రమాదాలు జరగకుండా చూడాలని భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. మొదటి ఘాట్ రోడ్ లో వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది.






## పలమనేరు క్రికెటర్ అసోసియేషన్ అధ్యక్షుడుగా రంజిత్ షా

**పలమనేరు మేజర్‌న్యూస్ :** పలమనేరు క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడుగా రంజిత్ షా ఎన్నికయరు, స్థానిక ప్రభుత్వ డీగ్రీ కళాశాలలో ఆదివారం ఏర్పాటు చేసి సమావేశంలో పలమనేరు క్రికెటరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలమనేరు క్రికెట్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏనుకున్నారు, ఇందులో భాగంగా పలమనేరు క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడుగా రంజిత్ షా, ఉపాధ్యక్షులుగా ఆర్ ఎన్ హరికృష్ణ, నూతన సాయి ప్రతాప్, మన్సూర్, ఈ కిషోర్ గాను ప్రధాన కార్యదర్శి గా సుబ్రహ్మణ్యం ట్రెజరర్లు గా గిరిబాబు జాయింట్ సెక్రటరీలుగా ధీరజ్ క్రాంతి, కే సురేష్, బ్రహ్మ కుమార్, శ్రీనివాసులు, గణపతి, ఫయాజ్ గాను, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా సుదర్శన్ కుమార్, హేమంత్, జాకీర్, బాలాజీ అస్సోసియేషన్ మెంబర్లుగా బాలాజీ, షహేన్షా, అజయ్ కుమార్ ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మాట్లాడుతూ రానున్న రోజులలో క్రికెట్ పలమనేరులో మంచి గుర్తింపు వచ్చేలాగా అందరు కృషి చేయాలని కోరారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



**పుత్తూరు, మేజర్‌న్యూస్:** రూరల్ మండలంలోని ఉత్తరపు కండ్రిగ సమీపంలో వున్న తిరుపతి, చెన్నై జాతీయ రహదారిపై ఆదివారం ఉదయం 3.4గంటల మధ్యలో నగరి నుంచి పుత్తూరు వైపుగా కాలినడకన నడిచి వెళ్లే ప్రకాష్ (46) అనే వ్యక్తిని వెనక వైపు నుంచి గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో వ్యక్తి నుజ్జునుజ్జు అయ్యి మృతి చెందారు. ఈ తెలుసుకున్న చేరుకున్న పోలీసులు ఘటన స్థలానికి విచ్చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం పోలీసు అధికారులు మాట్లాడుతూ స్థానికుల కథనం మేరకు నగరి నుంచి పుత్తూరు వైపు నడిచి వెళుతుండగా అదే వైపుగా వస్తున్న గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో గేట్ పుత్తూరు గణపతి నగర్ కు చెందిన ప్రకాష్ అనే వ్యక్తి మృతి చెందినట్లు తెలిసిందన్నారు. ఆ వ్యక్తి ఎరుపు గళ్ళ చొక్కా నలుపు గళ్ళ లుంగి, పుమేక్స్ డ్రాయర్ తో ఉన్నాడని పుత్తూరు పోలీసులు తెలిపారు. ఇదే విషయమై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తూ వున్నామన్నారు. అలాగే శవ పరీక్ష నిమిత్తం మృత దేహాన్ని పుత్తూరుప్రభుత్వాసుపత్రికి తరలించామన్నారు.

## రైలు పట్టాలపై గుర్తుతెలియని వ్యక్తి మృతి



**పుత్తూరు, మేజర్ న్యూస్ :** పుత్తూరురూరల్ మండలంలోని వేపగుంట ఆర్ఎస్ఎస్ మధ్య కే యం నెంబర్ 107/15-13 పోస్టుల వద్ద ఎగువ రైల్వే మార్గంలో సుమారు సుమారు 35 నుండి 40 సంవత్సరాలు వయస్సు వున్న ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు గుర్తుతెలియని రైలు నుండి జారిపడి మృతి చెందిఉంటాడని రైల్వే పోలీసులు తెలిపారు. తీవ్ర రక్త గాయాలతో అక్కడికక్కడే మృతి చెంది ఉంటారని రేణిగుంట రైల్వే పోలీస్ స్టేషన్ సమాచారం. స్థానికులు సమాచారం అందించడంతో వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని రైల్వే పోలీసులు పరిశీలించి ప్రమాదానికి గురై ఉంటారని చెబుతున్నారు. దీంతో కేసు నమోదు చేసినట్లు రేణిగుంట రైల్వే పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ మృతుడు తల కుడి పై ఒక చిన్న రక్త గాయం, వీపుపై బలమైన గాయం, శరీరముపై అక్కడక్కడ గోకుడు గాయములు వున్నాయని, మృతుడు సిమెంట్ కలర్ టి షర్టుపై అడ్డగీతలు కలిగి ఉన్నాయని బ్లాక్ కలర్ ప్యాంట్, స్కై బ్లూ కలిగిన దాని పై చేప బొమ్మల కలిగి ఉన్న డ్రాయర్ కలవన్నారు. మృతుని శరీరంపై ఎడమవైపు డొక్కలో ఒక నల్లని పుట్టుమచ్చ, ఎడమచేతి పై ఒక నల్లని పుట్టుమచ్చ ఉన్నాయని తెలిపారు. ఎవరైనా మృతుడిని గురించిన వివరాలు తెలిసిన వ్యక్తులు ఉంటే వారు పరిశీలించాలన్నారు.

## ప్రజా పోరుబాటకు తరలిరండి

**- మాజీ ఎమ్మెల్యే కిలివేటి, మాజీ ఎన్.డి.సి.సి.బి చైర్మన్ కామిరెడ్డి**





**పెళ్లకూరు, మేజర్‌న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పిలుపు మేరకు, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైకాపా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆదేశాలతో ఈ నెల 21వ తేదీ నుంచి మండలంలోని రోసునూరు గ్రామం నుంచి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అవ లంబిస్తున్న ప్రజా వ్యతిరేక పాలనపై మహిళా పోరుబాట ప్రారంభించనున్నట్లు సూళ్లూరుపేట మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య, ఎన్డీసీసీబీ మాజీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయ ణరెడ్డిలు పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మానిఫెస్టో లోని సూపర్ సిక్స్ పథకాలలో భాగమైన తల్లికి వందనం, ఫీజు రియంబర్స్మెంట్, రైతులకు 20 వేల పెట్టుబడి సాయం, ధాన్యానికి మద్దతు ధర, ఉచిత పంటల భీమా, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం తదితర పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ప్రజల ప్రజల పక్షాన నిలబడి పోరుబాట సాగించునున్నట్లు వారు తెలిపారు. గ్రామస్థాయి నుంచి జిల్లా మండల స్థాయి వైకాపా నాయకులు కార్యకర్తలు, పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

# ఘనంగా యోగి వేమారెడ్డి జయంతి వేడుకలు

**- చిన్నారులకు ప్రోత్సాహకాలు... కవులకు సన్మానం**

**పలమనేరు మేజర్‌న్యూస్ :** పలమనేరులోని యోగి వేమారెడ్డి జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. పలమనేరు పట్టణంలోని నాగమంగళం వద్దనున్న యోగి వేమారెడ్డి ఉద్యానవనంలో అధికారికంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యోగివేమరెడ్డి విగ్రహానికి పూజలు నిర్వహించారు. అనంతరం 100కు పైగా వేమన పద్యాలు ఆలపించిన చిన్నారులకు ప్రోత్సాహకంగా నగదు బహుమతులను అందజేశారు. అనంతరం కవులు రచయితలైన డి.కుమార స్వామి రెడ్డి, డాక్టర్ మల్లిచెట్ల దేవేంద్ర, గండికోట వారిజ, రెడ్డి ప్రకాష్ అశోక్, బాలకృష్ణమూర్తి లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు కవులు వేమన కీర్తి అజరామరమని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమాలలో అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ జగ్గయ్య, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు సోమసుందర్ రెడ్డి, ఉమాదేవి, మీనాక్షిలతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు వీకోట, బైరెడ్డిపల్లి మండలాల అధ్యక్షులు రంగనాథ్, కిషోర్ గౌడ, పెద్దపంజాని మాజీ ఎంపీపీ విజయ భాస్కర్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం సలహాదారు రెడ్డివారి అమర్నాథ్ రెడ్డి, టమోటా మండి యజమాని జయరామిరెడ్డి, స్థానిక నాయకులు మాజీ ఇంటలిజెన్స్ అధికారి సుబ్రమణ్యం రెడ్డి మల్లీశ్వర రెడ్డి, వెంకటముని రెడ్డి, వేమా రెడ్డి, పట్టణ నాయకులు సుధాకర్, లోకేష్, శీను, సుబ్బు, బాబాజాన్, అస్లాం, మహేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






**రెడ్డి సంఘం వారిచే యోగి వేమన జయంతి వేడుకలు :** చెన్నై బెంగళూరు జాతీయ రహదారి పెట్రోల్ బంక్ వద్ద ఉన్న యోగి వేమారెడ్డి విగ్రహానికి భారీ పూల మాల వేసి ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం యోగి వేమారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. యోగి వేమారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు చెంగారెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులకు చీరలను పంపిణీ చేశారు. అదేవిధంగా రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. అనంతరం జనవరి 19వ తేదీ యోగి వేమారెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులకు సెలవా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. రెడ్డి సంఘం చే ముద్రించబడిన కేలండర్ ను ఆవిష్కరించారు. రెడ్డి కులస్తులు ఎవరికైనా సహాయ సహకారాలు అందిస్తారన్నారు. అనంతరం శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ.... కిడ్నీ బాధితురా లు ఓబుల్ రెడ్డి కుమార్తెకు 2 లక్షల40 వేలు రూపాయలను అందించారు. అనంతరం వికలాంగులకు సైకిల్లను పంపిణీ చేశారు. చదువుకుంటున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించారు. వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. అనంతరం 500 మందికి భోజనం పెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చెంగారెడ్డి, కృష్ణారెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, గిరి రాజారెడ్డి, సోమశేఖర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, రమేష్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, గోవిందరెడ్డి, జైపాల్ రెడ్డి, రెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి హత్య కేసులో ఒకరి అరెస్ట్

**పలమనేరు మేజర్‌న్యూస్ :** వ్యక్తి హత్య కేసులో ఆదివారం నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. పలమనేరు పోలీస్ స్టేషన్‌లో డిఎస్పీ దేగల ప్రభాకర్, సీఐ నరసింహారాజు కథనం మేరకు వివరాలు ఇలా జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆదేశాల మేరకు జనవరి 19వ తేదీ మధ్యాహ్నం బంగారుపాలెం మండలం మొగిలి వెంకటగిరి ఫ్లైఓవర్ బ్రిడ్జ్ వద్ద ఉన్న హత్య కేసులో ముద్దాయిని అరెస్టు చేశారు. పాతపేట జెండా మఠం మసీదు వెనుకన నివాసముంటున్న సయ్యద్ సమీర్ గుడియాత్తం రోడ్డులో బిర్యాని సెంటర్, చికెన్ సెంటర్ పెట్టుకొని జీవిస్తున్నాడు. అందులో పెంగరగుంట పంచాయతీ ముసలమడుగు గ్రా మానికి చెందిన శివకుమార్ భార్య ఉషారాణి 8 నెలల నుండి పనిచేస్తోంది. ఆమెతో సయ్యద్ అక్రమ సంబంధం కలిగి ఉండడంతో విషయం తెలుసుకున్న భర్త ఉషారాణితో గొడవ పడ్డాడు. అనంతరం సయ్యద్ సమీర్ డిసెంబర్ 3వ తేదీ ఉషారాణిని బెంగళూరుకు తీసుకెళ్లాడు. అనంతరం ఉషారాణిని అదే నెల 28వ తేదీ ఆమె పుట్టినిల్లు తమిళనాడులోని వేలూరు జిల్లా బసదువాని గ్రామానికి చేరుకుంది. అనంతరం సదువాని గ్రామంలో పెద్దలు భార్య భర్తల పంచాయతీ చేసి భర్త ఊరుకి వచ్చారు. ఈ విషయం షమీర్‌కు తెలియడంతో ఆమె భర్త శివకుమార్ తమ అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని అతనిని అడ్డు తొలగించుకుంటే అక్రమ సంబంధానికి అడ్డు ఉండదని తలచి శివకుమార్‌ను ఎలాగైనా



చంపాలని శివకుమార్‌తో మంచిగా మాట్లాడి ఇకమీదట తాను ఉషారాణితో మాట్లాడను అక్రమ సంబంధం పెట్టుకోను అని చెప్పి అతనిని నమ్మించి మనమిద్దరం మద్యం తాగుదామని చెప్పగా అతను కూడా ఒప్పుకోవడంతో 13వ తేదీ రాత్రి అతడిని తీసుకెళ్లి మద్యం తాగించి పతకం ప్రకారం బెంగళూరు రోడ్డులో పెట్రోల్ బంక్ వెనుక ఉన్న నిర్మానుష్యంగా ఉన్న పొలంలోకి తీసుకెళ్లాడు. అప్పటికే మద్యం మత్తులో ఉన్న శివకుమార్ పొలంలోనే పడిపోవడంతో అదే అదును చేసుకుని పక్కన ఉన్న బండ రాయితో కొట్టి చంపేశాడు. మృతదేహాన్ని ఎవరూ గుర్తుపట్టకుండా అతనిపై కంప చెట్లను కప్పేసి అక్కడినుండి పలమనేరుకు వచ్చి అక్కడ నుంచి బెంగళూరు బస్సు ఎక్కి వెళ్లిపోయాడు. పోలీసుల విచారణలో నిందితుడి కోసం గాలిస్తుండగా అతడిని ఆదివారం పట్టుకొని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై స్వర్ణ తేజ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వ్యాయామంతో సంపూర్ణ ఆరోగ్యం

**- రష్ హాస్పిటల్ అధినేత డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం**

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** వ్యాయామంతో సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని తిరుపతికి చెందిన రష్ హాస్పిటల్ అధినేత, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం అన్నారు. ఆదివారం పుత్తూరు వాకర్స్ అసోసియేషన్ భవనంలో వాకర్స్ అధ్యక్షులు కే.ఎల్ మూర్తి, కార్యదర్శి ముని కృష్ణయ్య, వాకర్స్ వ్యవస్థాపకులు, డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి, డాక్టర్ రవి రాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యంనుదు శ్శాలువా ఘనంగా సన్మానించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి రోజు ఉదయం లేవగానే ఒక గంట పాటు నడకవాలని, తరువాత వ్యాయామం చేయాలన్నారు. అలాగే చేసినప్పుడే మనకు రోజంతా ఆరోగ్యంగా ఉంటామన్నారు. అలా




చేయకపోతే బీపీ, షుగర్వంటి వ్యాధుల బారిన పడి ఆరోగ్యం దెబ్బతింతుందన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరు ఉదయం లేవగానే వ్యాయామం చేసి మీ ఆరోగ్యాన్ని మీరే కాపాడుకోవాలని సూచించారు. అనంతరం నూతనంగా ఎంపికైన కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ డిస్టిక్ గవర్నర్ రావిళ్ళ మాధవ నాయుడు, డాక్టర్ ఆరుముగం, గోపికృష్ణ, గుణశేఖర్ రెడ్డి, రఫీ అహ్మద్, వాకర్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములపై రాజకీయ పెత్తనం..

# పేదల పైనే రెవెన్యూ ప్రతాపం ?

**ఇబ్బందులు పెడితే ఆత్మహత్యే శరణ్యం**

**దువ్వూరు గిరిరెడ్డి**



**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** బలం, బలగం అంతా మాదే అనే రీతిలో వ్యవహరిస్తున్నారు కొందరు. పేదల పై అధికారుల ప్రతాపం మితిమీరిపోయింది. ప్రభుత్వ భూముల్లో ఇప్పటికే కొందరు పెద్ద ఎత్తున పాగా వేసేశారు. వీరిని కనీసం ప్రశ్నించని రెవెన్యూ అధికారులు కాయకష్టం చేసుకుని బతుకుతూ, కూలీలుగా జీవనం కొనసాగిస్తున్న ఓపేద కుటుంబంపై మాత్రం ప్రతాపం చూపి పోలీసులతో బెదిరించి కేసులు పెట్టడంపై చిట్టమూరు మండలం కొత్తపాలెంకు చెందిన దువ్వూరు గిరిరెడ్డి తీవ్ర మనస్థాపనతో మేజర్‌న్యూస్ ఎదుట తన ఆవేదన వ్యక్తం చేశారు. బురదగాలి పంచాయతీ పరిధి లోని సర్వే నంబర్ 4 లో వైల్డ్ లైఫ్ భూముల్లో గత20 సంవత్సరాలుగా 3 ఎకరాలు సాగు చేసుకుంటున్న తమ కుటుంబంపై కొందరు పగపట్టారన్నారు. అదే నంబర్లో తాము సాగు చేసుకుంటున్న పొలం అనుకుని వెయ్యి ఎకరాలకు పైగా భూముల్లో పేరున్న కొందరు సాగు చేసు కుంటున్నా పట్టించుకోని రెవెన్యూ అధికారు లు తమ కుటుంబాన్ని మాత్రం ఉద్దేశ పూర్వ కంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపో యారు. ఇప్పటికే రెండుసార్లు సర్వే నిర్వ హించి రెవెన్యూ అధికారులు తాము సాగు చేసుకుంటున్న భూములు రెవెన్యూ పరిధి లోనివి కావని నివేదిక సమర్పించినప్పటికీ, ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే కేసులు బనాయించి కుటుంబం మొత్తాన్ని మానసిక క్షోభకు గురి చేస్తున్నారన్నారు. వందలాది ఎకరాల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నా, అనుకూల వ్యక్తుల స్వాధీనంలో ఉంటే మాత్రం అది సక్రమం, దానికి అధికారులు సైతం మద్దతు తెలుపుతున్నార న్నారు.

తమను ఇబ్బంది పెట్టే కొందరు గ్రామానికి చెందిన చెరువు లోతట్టు ప్రాంతా న్ని ఆక్రమించుకుని విచ్చలవిడిగా సాగు చేస్తున్నారని అర్జీలు సమర్పించినా స్పందించ కపోవడం ఏంటని కూడా ప్రశ్నించారు. అక్రమాలకు కాదేది అనర్హం అనే రీతిలో వ్యవహరిస్తూ అధికారులు, పోలీసులు అండ తోనే కొందరు చెలరేగిపోతున్నారని ప్రజా సంఘాల మద్దతు కూడగట్టి ఆందోళన కార్య క్రమాలు నిర్వహిస్తామని చట్టం అందరికీ సమానంగా పనిచేయాలని ఉద్దేశం పూర్వ కంగా ఇబ్బంది పెడితే ఆత్మహత్యే శరణ్య మన్నారు.

# స్విమ్స్, విష్ణు నివాసంలలో టీటీడీ ఈఓ ఆకస్మిక తనిఖీలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రోగులకు వైద్య సేవలు అందిస్తున్న స్విమ్స్, టిటిడి భక్తుల వసతి గృహం విష్ణు నివాసంలలో టిటిడి ఈవో జె.శ్యామల రావు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆదివారం వేకువ జామున నిర్వహించిన తనిఖీల్లో టీటీడీ ఈఓ వెంట టీటీడీ అధి కారులు, స్విమ్స్ అధికారులు ఉన్నారు. ముందుగా స్విమ్స్ ఆసుపత్రిలో టీటీడీ ఈఓ, టీటీడీ జేఈఓ వి.వీరబ్రహ్మం తనిఖీలు చేపట్టారు. రాత్రి సమయాల్లో వైద్యులు, సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. స్విమ్స్‌లోని వార్డుల్లో ఆయా షిఫ్ట్ లలో విధుల్లో ఉన్న వైద్యులు, సిబ్బంది వివరాలను సూచిక బోర్డుల్లో తప్పనిసరిగా పొందుపరచాలని ఈఓ అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి లోపల, బయట పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. చికిత్స పొందుతున్న రోగులకు అందుతున్న వైద్య సేవలపై రోగులను అడిగి తెలుసు కున్నారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, భోజన సౌకర్యాలపై ఈవో రోగులను అడుగగా వారు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం స్విమ్స్‌లోని అత్యవసర సేవల విభాగం, నెఫ్రాలజీ వార్డు, ఐసియూ, సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ, కార్డియాలజీ, ఆర్ఐసియూ తదితర వార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఈవో,తిరుపతి జేఈవో వీరబ్రహ్మం, స్విమ్స్ డైరెక్టర్ డా.ఆర్వీ కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ డా.రామ్ తదితర అధికారులు ఉన్నారు.

**విష్ణు నివాసంలో ఈఓ తనిఖీలు...** తిరుపతిలోని శ్రీవారి భక్తుల వసతి సముదాయమైన విష్ణు నివాసంలో భక్తులకు అందుతున్న వసతి సదుపాయం, తదితర సౌకర్యాలను ఆదివారం వేకువ జామున టీటీడీ ఈఓ, జేఈఓ పరిశీలించారు. విష్ణు నివాసంలో గదుల కొరత కారణంగా హాలు, సెల్లార్‌లో ఉన్న భక్తులతో ఈవో మాట్లాడారు. సుదూర ప్రాంతాల నుండి శ్రీవారి దర్శనం కోసం వచ్చామని, సర్వదర్శనం టోకెన్లు పూర్తి అయిన నేపథ్యంలో తిరుమలలోని క్యూలైన్ల ద్వారా వెళ్లి దర్శనం చేసుకునేందుకు వెళ్తున్నామన్నారు. సోమవారం తిరుమలలోని క్యూలైన్లలోకి నేరుగా వెళ్లి శ్రీవారిని దర్శిం చుకునే అవకాశం ఉన్న సమాచారం ఉందా అని ఈవో భక్తులను అడుగగా, విష్ణు నివాసంలో శ్రీవారి దర్శనానికి సంబంధించిన సమా చారంపై నిరంతరం ప్రకటనలు ఇస్తున్నారని తెలిపారు. సోమవారం రోజున తిరుమల క్యూలైన్లులోకి నేరుగా వెళ్లి శ్రీవారి దర్శనం చేసు కోవచ్చనే సమాచారాన్ని భక్తులకు నిరంతరం చేరవేసేలా మైకులు ద్వారా ప్రకటనలు ఇవ్వాలని ఈఓ అధికారులను ఆదేశించారు.







# కిట కిటలాడిన భీములవారిపాలెం ఓడరేవు

**బోటు షికారుకు పోటెత్తిన పర్యాటకులు**

**అంబరాన్నంటిన పక్షుల పండుగ**

**ఉల్లాసంగా ఉత్సాహంగా హుషారుగా పడవ షికారుతో ఉరకలేసిన పర్యాటకులు**

**పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి**

**ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీ, డీఎస్పీ చెంచు బాబు**

**తడ, మేజర్‌న్యూస్:** ఫ్లెమింగో ఫెస్టివల్ రెండవ రోజు ఆదివారం బీములవారి ఓడరే వద్ద పర్యాటకులతో కిటకిటలాడింది. పడవ శికారు కోసం సందర్శకులు ఉత్సాహం చూపారు పెద్ద సంఖ్యలో పులికాట్ సరస్సులో విహరించారు పడవ షకారులు లైఫ్ జాకెట్లతో పాటు 10 మందికి మించి వెళ్ళనివ్వకుండా తహసీల్దార్ శరత్‌బాబు, పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. కొందరు నీళ్ళల్లో ఆడుతూ సందడి చేశారు. అక్కడ వేదిక వద్ద స్థానిక కళాకారులు నృత్య ప్రదర్శన పాటలతో సందర్శకులను అలరించారు. బోటు షికారుకు ఈ రోజు 80 వేల మంది పర్యాటకులు విచ్చేయనున్నట్లు డీఎస్పీ చెంచుబాబు అధికారు లకు వెల్లడించారు. అందుకుగాను అందరూ అప్రమత్తంగా ఉండాలని పడవ లో పది మంది మాత్రమే ఎక్కించాలని వారితో పాటు ఇద్దరు గజ ఈతగాళ్లతో పాటు ప్రతి ఒక్కరికి లైఫ్ జాకెట్లు ఇచ్చి వాటిని వేసుకొని పడవలో ప్రయాణించే విధంగా చూడాలని పోలీస్ సిబ్బందికి, రెవిన్యూ అధికారులకు సూచనలు ఇచ్చారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వాహనాలు రాకపోకలు ట్రాఫిక్‌కు ఇబ్బంది కలక్కుండా పార్కింగ్ ప్లేస్‌లో వాహనాలను ఉంచే విధంగా చూడాలని సూళ్లూరుపేట నుండి ఉచితంగా పలు ప్రైవేటు బస్సుల్లో సందర్శ కులు ఓడరేవుకు వస్తున్నందున ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. పడవలో బోటు షికారు చేసే సందర్శకులు సరస్సులో జాతీయ జెండాను చూసి ఆనంద వ్యక్తం చేశారు. శనివారం సాయంకాలం కురిసిన అకాల వర్షం కారణంగా సందర్శకులకు వేదిక వద్ద నీళ్లు నిలబడడంతో ఇబ్బం దికరంగా ఉండటంతో స్థానిక ఎంపీడీవో విజయ కుమార్ పంచాయితీ సిబ్బందితో నీళ్లు ఉన్న ప్రదేశంలో వాటిని ఎప్పటి కప్పుడు తొలగిస్తూ చర్యలు చేపట్టారు దీంతో పర్యాట కులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ వేముల వారి పాలెంలో పర్యాటకులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు తడ ఎస్ఐ కొండప్ప నాయుడు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ తగు జాగ్రత్తలు చేపడుతున్నారు. ఓడరేవులు సందర్శించడానికి విచ్చేస్తున్నటువంటి సందర్శకులకు శ్రీసిటీ చెందిన పలు పరిశ్రమల యాజమాన్యం పర్యాటకులకు నీళ్లు, తినుబండరాలు ఉచితంగా తాసిల్దార్ శరత్ బాబు ఆధ్వర్యంలో అందజేశారు. మధ్యాహ్నం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ నిలవలు విజయ శ్రీ భీములవారిపాలెం ఓడరేవును సందర్శించారు అక్కడ జరుగుతున్న సాంస్కృతి కార్యక్రమాలను వీక్షించారు అనంతరం బోటులో ప్రయాణిస్తున్న సందర్శకులతో ఉత్సాహంగా మాట్లాడి వారిని ఉత్తేజపరిచారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొమ్మన శ్రీధర్, మత్స్య శాఖ జిల్లా అధికారి నాగరాజు, మండల విద్యాశాఖ అధికారి మల్లికార్జునరావు, మత్స్యకార నాయకులు జైపాల్, వాసు, శేఖర్‌తో పాటు పలువురు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిం చారు.





జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

| కె.సురేష్‌బాబు | ఎన్.లక్ష్మినారాయణ |
| --- | --- |
| ( బ్రాంచ్ మేనేజర్) | (రీజనల్ మేనేజర్) |
| ఫోన్ నెంబర్ : 9346318232 | ఫోన్ నెంబర్ : 6301107116 |